

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 18 సెప్టెంబర్ 2025


# కేసులతో ఇక్కట్లు కోర్టులతో పాట్లు




-పట్టించుకోనీ అధిష్టానం -తప్పుడు కేసులతో అవమానం

-ఆర్థిక ఇబ్బందులు, అన్నిటిలోనూ నిరాదరణ,,

-మాట గుర్తుందా లేదా అధిష్టానానికి

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మాది కార్యకర్తల పార్టీ, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం, కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసులను పూర్తిగా తొలగించి, పార్టీ కోసం అండగా ఉన్న వారినీ నెత్తిన పెట్టుకుంటాం, ఎవరు ఎన్ని ఎక్కువ కేసులు ఉంటే వారికి అంత ప్రాధాన్యత కల్పిస్తాం అంటూ ఎన్నికల ముందు ప్రగల్బాలు పలికిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎన్నికల పూర్తయి ఒకటిన్నర సంవత్సరం కావస్తున్న నేటికీ వైకాపా పాలనలో దారుణంగా రోడ్లపై దెబ్బలు తిని, పోలీస్ స్టేషన్లో పోలీసులు చేత అవమానపడి, రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాల నుంచి వచ్చి, పార్టీ కోసం అనవసర కేసుల్లో ఇరుక్కుని నేడు అటు ఉద్యోగాలు లేక ఇటు పార్టీ పట్టించుకోక, తప్పుడు కేసులకు భలే కోర్టుల చుట్టూ తిరుగుతూ అటు సమాజంలో అవమానాలు పడుతూ, ఇటు పార్టీలో ఎటువంటి ప్రాధాన్యత లేక అనేకమంది తెలుగు తమ్ముళ్లు అవమాన భారంతో కన్నీరు మున్నీరవుతున్నారు. తెలుగుదేశం పార్టీ కోసం, పార్టీ ఆదేశాలు పాటించడం కోసం నిరసన కార్యక్రమాలు, ధర్నా కార్యక్రమాలు, లేక ప్రతిపక్ష పార్టీలతో పోట్లాటలు, అధినేతల పర్యటనలో అడ్డుగా నిలిచి పోరాడిన అనేక మంది తెలుగు తమ్ముళ్లకు, స్టూడెంట్ యూనియన్ నాయకులకు నేడు అధిష్టానం నుండి ఎటువంటి ఆదరణ లేకపోవడమే కాకుండా కనీసం తమపై నమోదైన తప్పుడు కేసులను అయినా తొలగిస్తే తాము కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరి ఆనాడు అధికారంలోకి వస్తే ఎక్కువ కేసులు ఎవరికి ఉంటే వారికి ప్రాధాన్యత ఇస్తాం అని చెప్పిన మాటలు ఏమయ్యాయి. కనీసం వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కానీ, అవమానాలను కానీ పట్టించుకోకుండా వారికి ఎటువంటి పార్టీ పదవులు కేటాయించకుండా నేడు పైపై మెరుగులకు ప్రాధాన్యత కల్పించడం చూస్తూ ఇందుకోసం ఆ తాము పార్టీ కోసం పోరాడి కోర్టుల చుట్టూ తిరుగుతూ పోలీస్ స్టేషన్లో సంతకాలు పెడుతూ, రౌడీ షీటర్లు నమోదు చేయించుకుని తమకు కనీసం ఉద్యోగ అవకాశాలు లేకుండా, విదేశాలకు వెళ్లే పరిస్థితి రాకుండా, అధికారి మారినప్పుడల్లా తలదించుకొని పోలీస్ స్టేషన్లో నిలబడే పరిస్థితి వచ్చిందని, మరి తాము దొమ్మీలు, దోపిడీలు చేయలేదని కేవలం పార్టీ కోసం పోరాటం చేశామని , ఇప్పటికైనా అధిష్టానం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారిపై నమోదైన తప్పుడు కేసులను, రౌడీ షీటర్ లను, ఇతర సమస్యలను పరిష్కరించాలని, మిగతా 2లో

## యురియాకు ప్రత్యామ్నాయ పద్ధతులను

# రైతులకు సూచించాలి

- గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భూసారాన్ని హరించే రసాయన ఎరువులు వినియోగం తగ్గించేలా అవగాహనా పెంచాలని మదనపల్లి మండల సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.బుధవారం ఎంపిపి రెడ్డెమ్మ అధ్యక్షతన ఎంపిడిఓ తాజ్ మస్రూర్ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మండల తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,వెలుగు చంద్ర,వైస్ ఎంపిపి నందినిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణం మార్పులను పరిగణలోనికి తీసుకొని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిటిఎం మరియు బొమ్మల చెరువు పిహెచ్ఎల్ మిగతా 2లో






# విద్యార్థులకు తప్పని బస్సు కష్టాలు

-పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

-ఆటోలు ఆశ్రయిస్తున్న విద్యార్థులు

**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి వీటిలో సుమారు 1000 మంది విద్యార్థులకు పైగా విద్యను అభ్యసిస్తున్నారు చాలామంది విద్యార్థులు రాయచోటి పట్టణ కేంద్రం నుంచి ఈ పాఠశాలకు వస్తుంటారు వారికి ఉదయం సాయంత్రం సమయంలో సరిపడా బస్సులు లేకపోవడంతో మిగతా 2లో



## విద్యార్థులకు తప్పని బస్సుల కష్టాలు

**(మొదటి పేజీ తరువాయి)** లఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందిని విద్యార్థులు వాపోతున్నారు. రాయచోటి నుంచి సంబేపల్లి వరకు ఎక్కడ చూసినా బస్టాప్ ల వద్ద విద్యార్థులు బస్సుల కోసం పడిగాపులు కాస్తుంటారు ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని పదేపదే విన్నవించు కుంటున్న పట్టించుకోవడంలేదని విద్యార్థులు చెబుతున్నారు నిత్యం ఆటోలో ఏదో ఒకచోట ప్రమాదం జరుగుతూనే ఉంది అయినా విదిలేని పరిస్థితిలో విద్యార్థులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని పేర్కొంటున్నారు ఉదయం సాయంత్రం సమయంలో విద్యార్థులకు సరిపడా బస్సులను కేటాయించి విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడాలని విద్యార్థులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## ఆన్లైన్ ఫోన్ పే లోన్ యాప్ సిబ్బంది వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్య



**పీలేరు మేజర్ న్యూస్:**ఆన్లైన్ లోన్ యాప్ సిబ్బంది వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పీలేరులో చోటుచేసుకుంది మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు పీలేరు పట్టణం కటువకాలవ వీధికి చెందిన ముబారక్ (25) పీలేరు పట్టణంలోని కడప రోడ్లో చికెన్ సెంటర్ నిర్వహించుకుంటున్నాడు. ఈ క్రమంలో వ్యాపార నిమిత్తం ఆన్లైన్ లోన్ యాప్ లో అప్పు తీసుకుని వ్యాపారం సాగిస్తున్నాడు వ్యాపారం సరిగా జరగకపోవడంతో సమయానికి కంతులు చెల్లించలేదని సిబ్బంది వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు విషయం తెలుసుకున్న పీలేరు టిడిపి నాయకులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న ముబారక్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా తెలిపారు ముబారక్ మృతి చెందడంతో మృతుడి భార్య, తల్లిదండ్రులు బోరుణ విలిపిస్తున్నారు ఈ మేరకు పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు మహిళ మృతి



**కలికిరి మేజర్ న్యూస్:** ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో మహిళ మృతి చెందిన సంఘటన కలికిరి పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఇందిరమ్మ కాలనీకి చెందిన నూరుల్లా ఆయన భార్య షరీఫా(40) ఇందిరమ్మ కాలనీ నుండి కలికిరి పట్టణంలో ఉన్న బ్యాంకు లో పని నిమిత్తం వచ్చి తిరిగి ఇందిరమ్మ కాలనీకి వెళుతుండగా టి బి రోడ్ లోని ప్రసాద్ థియేటర్ సమీపంలో మదనపల్లి 2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక వైపు నుండి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో భార్య భర్త ఇద్దరు రోడ్డు పైన పడిపోయారు. దీంతో స్థానికులు వారిద్దరిని కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే షరీఫా చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. భర్త నూరుల్లా కు స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అనిల్ కుమార్ తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు-వ్యక్తి మృతి





**సంబేపల్లి మేజర్ న్యూస్ :** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని ఎస్ సోమవరం గ్రామం బాలయ్య గారి పల్లె క్రాస్ రోడ్డు వద్ద కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో భాస్కర్ రెడ్డి (65) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు కలకడ మండలం బాలయ్య గారి పల్లి పంచాయతీ బాలయ్య గారి పల్లి కి చెందిన భాస్కర్ రెడ్డి కలకడ సంతకు వచ్చి తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా రాయచోటి వైపు నుండి పీలేరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాదుల్లా తెలిపారు.

## కేసులతో ఇక్కట్లు.... కోర్టులతో పాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**లేదంటే భవిష్యత్తులో కార్యకర్తకు భరోసా ఇస్తాము అన్న మాట ఎవరు చెప్పినా నమ్మే పరిస్థితుల్లో తెలుగు తమ్ముళ్లు ఉండరని, కావున ఇచ్చిన మాట ప్రకారం వైసిపి పాలనలో కేసులు నమోదై తప్పుడు కేసులు ఎదుర్కొంటున్న అనేకమంది తెలుగు తమ్ముళ్లకు కేసుల నుండి విముక్తి కల్పించేలా వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు కోరుచున్నారు.

## చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారులకు స్వర్ణామృత ప్రాసన

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీహిత మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ మరియు అనొరక్టల్ సెంటర్ డాక్టర్ రూపేష్ ఆధ్వర్యంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని 90 మంది చిన్నారులకు ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు స్వర్ణామృత ప్రాసన ఆయుర్వేదిక దివ్య ఔషధం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజు శ్రీహిత మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఉచితంగా జరుగునని డాక్టర్ రూపేష్ తెలియజేశారు. ఆనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జెనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన,ఉత్సాహభరితమైన,ఉన్నతమైన జీవిత ప్రమాణాలను పిల్లలకు అందించడానికి ప్రతి నెల స్వర్ణ ప్రాసన




పిల్లలకు అందిస్తున్నటువంటి శ్రీహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రూపేష్,వారి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని మరింత మంది స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## విరాళంగా పరికరాలు అందించిన ఐడిబిఐ బ్రాంచ్



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఐడిబిఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈసీజీ మెషిన్, ఆపరేషన్ థియేటర్కి సంబంధించిన ఎల్ఈడి మెషిన్ లను బుధవారం విరాళంగా అందించారు. సోషల్ సర్వీస్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కార్యకలాపాలలో భాగంగా బుధవారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిం డెంట్ పివి నాగేశ్వర రాజు ఐడిబిఐ బ్రాంచ్ మేనేజర్లు పరికరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట ఐడిబిఐ బ్రాంచ్ మేనేజర్ జి. ప్రకాష్, కడప బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ.. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్కి సంబంధించి పరికరాలను అందించడం చాలా సంతో షంగా ఉందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రతమైన వాతావరణం ఉండ టం చాలా అభినందనీయమని డాక్టర్ సూపరిండెంట్ నాగేశ్వర రాజు ను ప్రశంసించారు. అనంతరం 5 లక్షలు విలువచేసే ఈసీజీ మిషన్ ఎల్ఈడి పరికరాలను విరాళంగా అందించిన ఐడిబిఐ అధికారులకు సూపరిండెంట్ డాక్టర్ పివి నాగేశ్వర రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్రాంచ్ మేనేజర్ జి. ప్రకాష్, కడప బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనేత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



**కలకడ మేజర్ న్యూస్ :** ప్రపంచంలో శక్తివంతమైన నాయకుడు దేశం పట్ల నిబద్ధత అవినీతిరహిత పురపాలన అధ్యక్షుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొత్తూరు శ్రీకాంత్ అన్నారు బుధవారం ప్రధానమంత్రి 75వ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయం సమీపంలో మొక్కులు నాటి నీరు పోశారు నాటిన మొక్కలకు స్థానిక బిజెపి కార్యకర్తలు పోషించి సంరక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఆంజనేయులు నాయకులు రమణ(బయ్య), నిరంజన్, శ్రీనివాసులు రెడ్డి,భాస్కర్ పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఏఎస్పీ

**రాజంపేట క్రైమ్ మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా ఎస్పీ, ధీరజ్ కునుబిలి వారి ఆదేశాల మేరకు రాజంపేట ఏఎస్పి, మనోజ్ కుమార్ హెగ్డే రాజంపేట అర్బన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి, నాగార్జున, వారి సిబ్బందితో కలిసి రాజంపేట టౌన్ లోని ఆటో డ్రైవరులతోటి, ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యంతోటి రాజంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించడమైనది, ఈ సమావేశంలో ట్రాఫిక్ నియమ నిబందనల గురించి, పార్కింగ్ స్థలాల గురించి పెండింగ్ చలానా గురించి, రాత్రివేళలలో తిరిగి ఆటో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెల్పడమైనది. అలాగే ట్రావెల్స్ వారు వారి వాహనాలను ఆపే స్థలం లను గుర్తించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తగు సూచనలు ఇవ్వడమైనది.

## యురియాకు ప్రత్యామ్నాయ పద్ధతులనురైతులకు సూచించాలి

**(మొదటి పేజీ తరువాయి)**పరిధిలో వైద్యసేవలు సకాలంలో అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన పెంచాలన్నారు. అదేక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారం పెంచే సహజ ఏరువుల వినియోగించే విధంగా చైతన్యపరచాలన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ వేరుశనగ సాగు ముందుకు సాగలేదని,ప్రస్తుతం వరి సాగు జరిగిందన్నారు. యూరియా నిల్వలు వినియోగంపైన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని నానో యురియా వాడకం గురించి తెలియజేశామన్నారు. హార్టికల్చర్ అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది 1000 ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 5 ఎకరాల్లోపు ఎస్సీ,ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతోను ఓసీలకు 90 శాతంతో సబ్సిడీతోను డ్రిప్ పొందవచ్చునని సూచించారుత. అలాగే ప్రభుత్వం పాలి హౌసులకు,మినీ ట్రాక్టర్లకు సబ్సిడీతో పొందే అవకాశం కల్పించిందని సూచించారు. పశుసంవర్ధక శాఖ వైద్యులు మాట్లాడుతూ పాడి రైతులు పేయదూడలు మాత్రమే జన్మించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం తీసుకు వచ్చిందని ఒక ఇంజక్షన్ ధర 150 రూపాయలు మాత్రమే ప్రభుత్వం నిర్ణయించిందని,ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నామన్నారు. ఎంపీడీవో తాజ్ మస్రూర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను అన్ని పంచాయతీల్లో సక్రమంగా సకాలంలో చేసేవిధంగా కృషి చేస్తూనే ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు,కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# భాకరాపేట కల్వర్టు వద్ద ఆర్టీసీ అద్దె బస్సు బోల్తా : పలువురికి స్వల్ప గాయాలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం లోని భాకరాపేట సమీపాన భాకరాపేట–సిద్ధవటం రహదారి పెద్దవంక కల్వర్టు వద్ద ఆర్టీసీ అద్దె బస్సు బోల్తా బుధవారం బద్వేల్ నుండి కడపకు వస్తున్న ఆర్టీసీ అద్దె అల్ట్రా బస్సు అదుపుతప్పి బోల్తా పడింది,విషయం తెలుసుకున్న పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి సిబ్బంది గాయపడిన వ్యక్తులను హుటాహుటిన 108 వాహనంలో కడప రిమ్స్ తరలింపు చేసి సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ రహదారిన కడప, బద్వేల్, పోరుమామిళ్ల, ఉదయగిరి కనిగిరి, కావలి విజయవాడ అమరావతి తదితర గ్రామాలకు వెళ్లే రహదారి కల్వర్టు గత రెండేళ్ల కిందట భారీ వర్షాలకు కల్వర్టు పూర్తిగా దెబ్బ తినడంతో ఇలాంటి ఘటనలు పలుమార్లు జరిగినాయి బోల్తాపడ్డ ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ వెంకట నారాయణ చెప్పిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి భాకరాపేట పెద్దవంక కల్వర్టు సమీపాన కడప నుండి బద్వేలుకు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ ఆర్టిసి బస్సు అతివేగంగా వస్తూ ఉండడం గమనించి కల్వర్టు రహదారి పక్కన బస్సును నిలుపుదల చేసానని అదుపుతప్పి నెమ్మదిగా కింద పడడం జరిగింది అని అన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘటన స్థలంలో జరిగిన ప్రమాదం గురించి పలువురు అధికారులు అడిగి తెలుసుకున్నారు ఎలాంటి ట్రాఫిక్ జాము కాకుండా కింద పడిన బస్సును క్రేన్ల సాయంతో బస్సును బయటకు





తీయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బద్వేల్ కడప ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్,బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్,ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ బాబు, ఎస్సై మహమ్మద్ రఫీ, ఆర్ అండ్ బి ఏ ఈ రామాంజనేయులు డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత స్థానికులు తదితరులు పాల్గొన్నారు ఈ విషయమై స్థానిక మండల ఎస్సై మహమ్మద్ రఫీ వివరణ కోరగా జరిగిన ఘటన స్థలానికి చేరుకొని బోల్తాపడ్డ ఆర్టీసీ బస్సు ను రెండు భారీ క్రేన్ల సహాయంతో బస్సును ట్రాఫిక్ అంతరాయం లేకుండా తొలగించామని కల్వర్టు వద్ద వాహనాలు నెమ్మదిగా వెళ్లేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ కండక్టర్ శివయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి పట్టణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను పంచముఖ విశ్వబ్రాహ్మణ సంఘం ఘనంగా నిర్వహించింది. సంఘ అధ్యక్షుడు హేమాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని విశ్వకర్మ స్వామి చిత్రపటాన్ని పట్టణంలో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. స్థానిక అయ్యప్పస్వామి గుడి వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపులో విశ్వకర్మ చిత్రపటాన్ని మేళతాళాలతో, సాంప్రదాయ దుస్తులతో మహిళలు, పురుషులు అత్యంత భక్తి శ్రద్ధలతో క్రాస్ రోడ్డు వరకు తీసుకెళ్లారు. దారి పొడవునా ప్రజలు భక్తితో పూజలు చేశారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు హేమాచారి మాట్లాడుతూ విశ్వకర్మ కేవలం దేవతల శిల్పి మాత్రమే కాదని, ఆయన సృష్టికి మూలమని, మొదటి ఇంజనీర్ మరియు వాస్తుశిల్పి అని అన్నారు. ఐదు ముఖాలు, పది చేతులతో ఉన్న విశ్వకర్మ సృష్టిలోని ప్రతి వస్తువుకు ఒక రూపం, ఒక ఆకారం ఇచ్చాడని తెలిపారు. సృష్టి, స్థితి, లయలకు ఆయన శక్తివంతమైన మూలం అని వివరించారు. విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ద్వారా మనం మన వృత్తికి, నైపుణ్యానికి గౌరవం ఇస్తున్నామని, నేటి యువత విశ్వకర్మ ఆశయాలను అనుసరించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘ గౌరవ అధ్యక్షులు గోపిఆచారి, అప్పచారి, ఉపాధ్యక్షుడు మహేష్ ఆచారి, సంఘ కమిటీ సభ్యులు రత్నమాచారి, సిద్దప్పాచారి, రుద్రఆచారి, జయచారి, మోహనచారి, వీరబ్రాహ్మ చారి, లోకేష్, వెంకటరమణ, మల్లికార్జున, ధీరజ్, కంసాలి నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తొండంనాటి ప్రశాంత్

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** 10వ రాష్ట్ర మహా సభలు విజయవాడ కేంద్రంగా ఏపీ ఎన్జీవో హోంలోమూడురోజులుపాటు జరిగిన నేపథ్యంలో 12.13.14 తేదీలలో మొదటి రోజు విద్యార్థుల ప్రదర్శన బహిరంగ సభ, రెండవ రోజు ప్రతి నిధుల సభ. మూడవరోజు నూతన కార్యవర్గం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగిం దన్నారు. మూడవరోజు నూతన కార్యవర్గం సమా వేశంలో రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ – ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గం పుల్లంపేటమండలం. అనంతసముద్రం గ్రామానికి చెందిన తొండంనాటి ప్రశాంత్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ. మరియు జాతీయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు ప్రశాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన



వెనుతుర్ల రవిశంకర్ రెడ్డికి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు. రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు..గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఆర్ఎస్‌యు విద్యార్థి సంఘంలో నిస్వార్థంగా. ఎక్కడ నాపై ఆరోపణలు లేకుండా విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా. విభజన హామీలు సాధనకోసం.అనేకపోరాటాలుచేశాని ఈ తొమ్మి ది సంవత్సరాలు కాలంలో రవి శంకర్ రెడ్డి అండ దండలతో ఈ స్థాయికి రావడం చాలా సంతోషం అన్నారు. భవిష్యత్తులోప్రభుత్వవిద్యారంగా పరీక్షణకై నిరుద్యో సమస పరి ష్కారానికైపోరాటాన్ని కొనసా గిస్తా మని ఆయన ఒక ప్రకటనలో అన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని కొత్తపేట బాలికల జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల నందు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి బిజెపి శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు శివ గంగి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఉన్నప్పటికీ నరేంద్ర మోడీ నాయకత్వంలో పటిష్టంగా అత్యంత శక్తివంతంగా తయారైంది అన్నారు. ఎన్నో దేశాలు భారత దేశ మైత్రి కోసం అన్నారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర మాజీ సభ్యులు, జిల్లా అధికార ప్రతినిధి, డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ప్రపంచ దేశాలతో పోటీపడి భారతదేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానంలో నిలపడం ఆయన యొక్క గొప్పతనం అన్నారు. దేశాభివృద్ధిలో సంక్షేమ పథకాలు ఆర్థిక వ్యవస్థ జీఎస్టి వసూళ్లు దృఢ సంకల్ప నిర్ణయాలు భారతదేశం యొక్క ఆర్థిక స్థితిగతులు మార్చి ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన తమదైన ముద్ర వేస్తూ గొప్ప గుర్తింపు తెచ్చుకున్న నేతగా ప్రపంచంలోని అత్యంత ఆదరణ కలిగిన ప్రజానాయకుడు అని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు మాట్లాడుతూ భారతదేశ జనహృదయనేత ప్రియనేత ప్రధాని నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పక్షం రోజులు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా స్వచ్ఛ కార్యక్రమం మెడికల్ క్యాంపులు బ్లడ్ క్యాంప్ ఉంటే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భారత దేశ ప్రధానమంత్రి ప్రపంచ దేశాల్లో తమదైన ముద్ర వేస్తూ భారతదేశ ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న గొప్ప నాయకుడిని తెలిపారు. చుట్టుపక్కల దేశాల పరిస్థితి ఆందోళనలు కరంగా ఉండడంతో భారత దేశంలో స్థిర ఆర్థిక వ్యవస్థను తీసు కొచ్చిన ఘనత నరేంద్రమోడీకిదక్కుతుంది అని తెలిపారు. రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్, ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు రేపన శివప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు వెంకటరామరాజు, మస్తాన్‌బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం

## ఎంపీడీవో హరి నారాయణ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు స్థానిక అంగన్వాడి కేంద్రంలోబుధవారంఎంపీడీవో హరి నారాయణఅంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలోరాష్ట్రీయ పోషణ్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూమెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తూ, భారతదేశం 8వ రాష్ట్రీయ పోషణ్ మహోత్సవ్ 2025ని సెప్టెంబర్ 12 నుండి అక్టోబర్ 11, 2025 వరకు నిర్వహిస్తోందని మిషన్ సక్షం అంగన్‌వాడీ మరియు పోషన్ 2.0 ఆధ్వర్యంలో ఈ నెల రోజుల పాటు నిర్వహించబడుతున్న ప్రధానంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ కొనసాగనుంది. ఇందులో ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించనున్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార సందేశాన్ని ప్రతీ ఇంటికి పంపనున్నారు. అందుకు సంబంధించి నెల రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలోఅంగన్వాడి సిబ్బంది, గర్భిణీ మహిళలు బాలింతలు పాల్గొన్నారు.

# చిట్వేలి- రాపూర్ ఘాట్‌లో బస్సు లారీ ఢీ



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి నుండి రాపూర్‌కి వెళ్లాలంటే చిట్వేలి సరిహద్దు వరకు దారులు బాగున్న సరిహద్దు నుండి రాపూర్‌కి వెళ్లాలంటే వాహనదారులకు నరకం కనబడుతుంది. బుధవారం రాజంపేట నుండి నెల్లూరుకి వెళుతున్న బస్సు, నెల్లూరు, వైపు నుండి వస్తున్న లారీ ఓ మలుపు వద్ద రెండు ఢీకొన్నాయి. అదుపుతప్పిన లారీ కొండకు పోయి ఆనుకుంది బస్సు ముందు భాగాన రెండు అద్దాలు కుడివైపు డ్రైవర్ ఉన్నచోట బస్సు కు నుజ్జునుజ్జుగా నలిగింది. బస్సులో ఉన్న ప్రయాణికులు కేరింతలు పెట్టి భయప్రాంతులకు గురయ్యారు. బస్సులో ప్రయాణిస్తున్నప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. 108 లో ప్రథమ చికిత్స కొరకు చిట్వేలి ప్రభుత్వాసుపత్రికి తీసుకు వచ్చినట్లు సమాచారం. ఈ విషయం తెలిసిన వెంటనే ఘటన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఘాట్ రోడ్లు చూశారు. బస్సు , లారీ, ప్రమాదంపై పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

# రాజంపేట ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న కిరణ్ ప్రొద్దుటూరు డిప్యూటేషన్

## సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వర రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట ప్రాంతీయ వైద్యశాలలో ఎక్స్రే సెంటర్ నందు ఎక్స్రే టెక్నీషియన్‌గా పనిచేస్తున్న కిరణ్ ను బుధవారం నాడు ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ కు డిప్యూటేషన్ వేయడం జరిగినది దీనికి సంబంధించిన రిలీవింగ్ లెటర్ని సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వర రాజు కిరణ్ కి అందించగా అతను అందుకొనుటకు నిరాకరించడంతో వాట్సాప్ ద్వారా అతనికి పంపించడం జరిగినది పై అధికారుల నుంచి వచ్చినటువంటి ఈ రిలీవింగ్ లెటర్ ని పంపించడం నా బాధ్యత అని రాజంపేట ప్రాంతీయ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వర రాజు తెలియజేశారు.

# నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికుల సన్మానం





**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని మున్సిపల్ ప్రాంగణంలో విశ్వనాయకుడు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పరిష్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు సన్మానం నిర్వహించి అనంతరం వారికి అల్పాహారము వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ మరియు పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమానికిముఖ్య అతిథులంగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో భారత్ దేశాన్ని నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చేసిన ఘనత వారిది అలాగే స్వచ్ఛభారత్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి రేషన్ స్వచ్ఛ నగరాలగా ఉండాలని కాంక్షించిన వ్యక్తి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వబ్రాంగా నేలపాలని లక్ష్యంతో 2047 రిషిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారని దానికి ప్రతి ఒక్కరు సహకారం చేయాలని స్థానిక ఉత్పత్తులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ మైనార్టీ నచ్చే రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ ఎస్సీ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య జిల్లా ఉపాధ్యక్షులు సునీత, జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరీష్, రమణారెడ్డి ఆదినారాయణ, నర్సయ్య నాయుడు, ప్రభావతి మున్సిపల్ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.



# స్వస్థనారి ససక్తి పరివార్ అభయాన్

- దేశ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని
- దేశ రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమం
- డాక్టర్ అన్సారి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల వ్యాప్తంగా మహిళలకు ఎంతో ఉపయోగకరమైన మహెూత్తరమైన కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వస్థనారి ససక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించడంజరిగిందని చిట్వేలి ప్రభుత్వాసుపత్రి డాక్టర్ అన్సారి, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో మహిళలకు అన్ని వయస్సుల వారికి గర్భవతులకు బిడ్డ తల్లులకుఅన్నిరకములవైద్య పరీక్షలు చేశామన్నారు. ఎన్‌సిడి స్కానింగ్ టీబీ మిందా మహిళలకు అవగాహన కార్యక్రమం ఇమునేజేషన్ స్కాన్ పరీక్షలు నిర్వహించామన్నారు. మహిళల్లో ఉన్న జబ్బును గుర్తించి వాటికి తగ్గ మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. యొక్క కార్యక్రమం ఈనెల17,9 నుండి వచ్చేనెల రెండు పదవ నెల వరకు మండల వ్యాప్తంగా ఉన్న ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలోనూ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అదే విధంగా కేకే వడ్డేపల్లిలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య పరీక్షల్లో సిబ్బందితో తగు జాగ్రత్తలు తీసుకొని నిర్వహించామన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్మా, విజయ్ కుమార్, ఇస్మాయిల్ భాష, ఏఎన్ఎంలు ఆశాలు నర్సులు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# గుండ్రాతి ఫౌండేషన్ ట్రస్ట్ విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతుల అందజేత





**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం, వత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులైన మేధావి విద్యార్థులకు గుండ్రాతి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ బహుమతులు, గతంలో వత్తలూరు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన గుండ్రాతి రామ్మోహన్ రాజు జ్ఞాపకార్థం, వారి కుమారులు శశిధర్ రాజు (ఏపీ ట్రాన్స్కో) మరియు భానుమూర్తి రాజు (ప్రొఫెసర్)లు ప్రతి సంవత్సరం ట్రస్ట్ ద్వారా అందిస్తున్నారు. ఈ సంవత్సరం మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు 5,016, రెండవ స్థానం సాధించినవారికి 3,116 మరియు మూడవ స్థానంలో ఉన్నవారికి 2,116 నగదు బహుమతులను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, రాజంపేట మండల విద్యా అధికారిగా పనిచేస్తున్న, వత్తలూరు ఈడిగపల్లి నివాసి అయినా సుబ్బరాయుడు కూడా మొదటి స్థానం విద్యార్థికి 1,500, రెండవ స్థానానికి 1,000 మరియు మూడవ స్థానానికి 500 నగదు బహుమతులను ప్రోత్సాహకరంగా అందచేశారు. ముఖ్య అతిథుల ప్రసంగాల్లో వారు మాట్లాడుతూ ఈ గుండ్రాతి ఫౌండేషన్ ద్వారా ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఇలాగే భవిష్యత్తులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలని వారి తండ్రి జ్ఞాపకార్థాన్ని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎల్. నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల విద్యా అధికారి చక్రధర్ రాజు, మండల విద్యా అధికారి రఘునాథ్ ప్రధానోపాధ్యాయులు ఫణింద్ర , సిపి కృష్ణ గౌరవ అతిథులుగా హాజరయ్యారు.

# డీజీపీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి బుధవారం విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ను పుష్పగుచ్ఛంతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ నూతన ఎస్పీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డిజిపి ఎస్పీతో మాట్లాడుతూ జిల్లా ప్రజల భద్రతను కాపా డుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల నివారణకు పటిష్ట చర్యలు, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సురక్షితంగా ఉండే వాతావరణం కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన నిబంధనల అమలుతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచేలా పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత, న్యాయం, శాంతి స్థాపనలో తన వంతు కృషి చేస్తానని డీజీపీకి వివరించారు. డీజీపీ సూచనలను మార్గదర్శకంగా తీసుకుని జిల్లాలో చట్టవ్యవస్థను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో సులభంగా అందుబాటులో ఉండే పోలీసింగ్ కొనసాగిస్తానని అన్నారు.

# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సన్మానం, వారికి అల్పాహార విందు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కి అత్యంత ప్రీతిపాత్రులైన పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం మా అదృష్టమని, దేశ అభివృద్ధిలో పారిశుద్ధ కార్మికుల యొక్క పాత్ర కీలకమైనదని అన్నారు. అదేవిధంగా ప్రపంచంలో భారత్ దేశం నాలుగో స్థానంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా ఉందన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచ విశ్వ గురువుగా మారుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేందర్ రాజు బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ సేవా పక్షోత్సవాల ఇన్చార్జ్ కొండూరు ఆదినారాయణ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ ,పట్టుపోగుల ఆదినారాయణ నంద్యాల జిల్లా ఇంచార్జ రమేష్, సీనియర్ నాయకురాలు ప్రభావతమ్మ, సురేష్ రాజు డాక్టర్ తోటరామయ్య టౌన్ అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి నేలకొరిగిన వేప చెట్టు

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : చిట్వేలి పట్టణంలో బుధవారం, తెల్లవారుజామున నుండి తెల్లవారి ఎనిమిది గంటల వరకు కురిసిన వర్షానికి పాత బస్టాండ్ ప్రధాన రహదారి శివాలయం, రూముల వద్ద ఉన్న భారీ వేప చెట్టు నేల కొరికింది అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. పక్కనే ఉన్న దుకాణానికి కాస్త అడ్డంగా ఒరిగింది రాబోయేది వర్షాకాలం ఇలాంటివి జరగకుండా ముందు జాగ్రత్తగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ నిపుణులు తెలియజేస్తున్నారు.



## సాంఘిక విప్లవ యోధుడు తంద్రై పెరియార్

### అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరీ మేంబర్ పాలకుంట శ్రీనివాసులు



**కలకడ,మేజర్ న్యూస్:** తంద్రై పెరియార్ 146వ జయంతిని పురస్కరించుకొని బుధవారం పీలేరు పట్టణంలో స్థానిక భాస్ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి బాస్ నాయకులతో కలిసి అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ అసత్యాల పేరుతో మూఢనమ్మకాలను వ్యతిరేకించి బ్రాహ్మణ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన పెరియార్ అని వీరు కొనియాడారు.సనాతనధర్మం లోని పూజారి వ్యవస్థను, కుల నిర్మూలన, దేవదాసి వ్యవస్థను, ఆలయ ప్రవేశ వ్యవస్థను మతం మాచారం పేరుతో జరుగుతున్న స్త్రీ అణిచివేతను అంటరానితనాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన మహిళల విద్య కోసం ,ఆర్థిక సమానత్వం కోసం కులాంతర వివాహాలను, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించడానికి ఎంతో శ్రమించారని బలహీన వర్గాల ప్రజలు సమాజంలో అణచివేతకు గురవుతున్న సందర్భంలోవారికి తోడ్పాటు అందించి అనేక సంస్కరణ కార్యక్రమాలకు నాంది పలికి సమాజంలో అందరూ సమానమేన ని సాంఘిక సమానత్వానికి పెరియర్పునాది వేశారని వీరు తెలిపారు పెరియర్ ఆశ సాధన కోసం మనం కృషి చేసినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘన నివాళులని వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు పల్లె పోగు హరినాధ, గుండ్లూరి రవీంద్ర, ముల్లంగి గురవయ్య, సాదు రామానుజులు, సురేష్, నవీన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయంకృషితో సాధికారత వైపు అడుగులు వేయాలి

### – బి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు




**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ (డిఆర్సి) ఆధ్వర్యంలో "భారత ఆర్థికాభివృద్ధిలో మహిళా సాధికారత నూతన దృక్కోణం" అనే అంశంపై జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లుగా మహిళలు మగవారి వెన్నుదన్నులతో ఎదుగుతూ వచ్చారని ఇకపై వారు స్వయంకృషితో సాధికారత సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమ అధ్యక్షురాలు బి.టి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు ఎటువంటి పరిస్థితుల్లోనూ భయపడరా దని తాము చేపట్టిన పని విజయవంతమయ్యేంత వరకు ప్రాణాలు పోయినా సరేపోరాడాలని,పోరాడుతూనే ఉండాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రాయచోటి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హైదర్ అలీ,మదనపల్లి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. కృష్ణవేణి,కలికిరి మహిళా సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.అంజలీదేవి, వాయల్పాడు ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జి.పెద్దప్పరాజు జిల్లాలోని అన్ని కళాశాల నుండి విచ్చేసినడిఆర్సికో–ఆర్డినేటర్లుడాక్టర్ కె.శ్రీనివాసులురెడ్డి,డాక్టర్ ఎం.రామ్మోహన్, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శైలజ,డాక్టర్ డి.శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డి పెద్దసంఖ్యలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి విచ్చేసిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులకు బహు మతులు,పార్టిసిపేషన్సర్టిఫికెట్లు అందించారు.ఈకార్యక్రమానికి న్యాయనిర్ణేతగా విచ్చేసిన రిటైర్డ్ఉపాధ్యాయుడుజి.రామచంద్రారెడ్డిని దుశ్శాలువాతోసన్మానించడంతో కార్యక్రమం ముగిసింది.

## స్వచ్ఛత హి సేవలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలి

### ▪ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు ▪ బెంగళూరు బస్టాండ్ వరకు ర్యాలీ



**మదనపల్లె,మేజర్న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.బుధవారం మునిసిపల్ కమిషనర్ కె.ప్రమీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవ ర్యాలీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మునిసిపల్ అధికారులు,పారిశుద్ధ్య కార్మికులు సమిష్టిగా పనిచేసి మదనపల్లికి స్వచ్ఛతా హి అవార్డులను తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం కమిషనర్ కే.ప్రమీల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ నిర్వహించబడుతుందన్నారు.ఇందులో భాగంగా ప్రతిరోజు పరిసరాల పరిశుభ్రతపై కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు.పట్టణ పరిశుభ్రతను ప్రజలు ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు.తడి,పొడి చెత్తలను మున్సిపాలిటీవారు ఏర్పాటు చేసిన చెత్తకుండీలలో వేసి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలన్నారు.అనంతరం బెంగళూరు బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి మధుసూదన్ రెడ్డి,టిడిపి నాయకులు ఎస్.ఆర్ షంషీర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),మండిపల్లి మధుసూదన్ రెడ్డి,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప, సీతక యుగంధర్,జెసిబి వేణు,బాలమాలి శేఖర్, గట్టు చంద్రశేఖర్ నాయుడు,రెడ్డి రాయల్,చల్లా చలపతి,జాఫరున్నీషా,మంజునాథ్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్షానికి కుప్పకూలిన ప్రహరి గోడ

### ఈ ఘటన తెల్లవారుజామున జరిగింది ఎవరికి ఎలాంటి హాని జరగలేదు



**చిట్వేలి, మేజర్న్యూస్ :** గత మూడేళ్ల క్రితం మరమ్మత్తుల పేర్లతో చిట్వేలి జిల్లా ఉన్నత పాఠశాలలో పలు పనులు నిర్వహించారు వాటిలో ఒకటి ప్రహరీ గోడ ఉన్న పాత గోడపై పైకి పెంచి పూతల వేశారు. చూసేందుకు బాగున్న ప్రస్తుతం రెండు గంటల పాటు కురిసిన వర్షానికి బుధవారం ,సుమారు 60 అడుగుల ప్రహరీగోడ అమాంతం కుప్పకూలింది. ఇది సుమారు 6 గంటల సమయంలో జరిగినట్లు ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారు తెలిపారు. ఇంకా కూల్ ఎందుకు కూడా సిద్ధంగా ఉందని నాణ్యతలేని గోడలు నిర్మాణం ఇలాగే ఉంటాయని ఆ ప్రహరీ కూలిన ప్రదేశాన్ని చూసిన ప్రజలు అంటున్నారు. హమ్మయ్య ఊపిరి పీల్చుకున్నారు ఉపాధ్యాయులు పాఠశాల సమయము అయి ఉంటే అదే ప్రక్కన ఉన్న బాత్రూంకు వచ్చే పిల్లలు ఎక్కువ శాతం ఆ చెట్ల కింద ఉండడం జరుగుతుంది. కానీ ఈ ఘటన ఉదయం జరగడంతో పిల్లలకు ఎటువంటి ఇబ్బంది జరగలేదని ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ మూడు సంవత్సరాలకే ఎలా ఇంత ప్రహరీ గోడ పడిపోయింది అన్నదానికి సమాధానం రావాల్సి ఉంది. పాఠశాలలో మరమ్మత్తుల విషయంలో కాంట్రాక్టర్లు చేతివాటంతో ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయని ప్రజాధనం వృధా అవుతుందని ఒక వైపు చూసినవారు అంటున్న వారి మాటలు ఎవరికీ పట్టవు. పొయ్యేది ఎవరిది ప్రజాధనం మనకేముంది కాంట్రాక్టర్ చేసామా వెళ్ళామా అన్నట్టు ఉండాలి కానీ మరలా మరమ్మత్తులు పనులు రావాలంటే నాసిరికం పనులుచేస్తేనేకదాఅని కాంట్రాక్టర్లు ఆలోచిస్తున్నట్లు అక్కడ చూసిన ఘటన అక్కడ నివాసం ఉన్న ప్రాంత వాసులు అంటున్నారు. ఇంత పెద్ద భారీగా ప్రహరి గోడ పడిపోవడంతో ఇది తొలిసారి కావడంతో అందరూ కంగుతున్నారు. ఏది ఏమైనా ఉన్నత స్థాయి అధికారులు ఇలాంటి మరమ్మత్తుల పనులు చేపట్టేటప్పుడు పనుల్లో నాణ్యత వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెడితే తప్ప ఇలాంటి ఘటన రుణ వ్రతం కావని చిట్వేలి గ్రామ ప్రజలు అంటున్నారు. అదే ప్రహరీ కూలే సమయానికి పిల్లలు అక్కడ ఉంటే ఏమి జరిగేదో ఊహించుకుంటేనే బాధగా ఉంటుందని పాఠశాలలో చదివే పిల్లల తల్లితండ్రులు అంటున్నారు.

## ప్రవేశ్ సర్టిఫికెట్స్ పంపిణీ

### – విద్యార్థులలో సేవాభావం పెంపొందించడమే లక్ష్యం
### – జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు ప్రవేశం పొందిన విద్యార్థులు మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ప్రవేశ్ సర్టిఫికెట్స్ పంపిణీ చేసినట్లు జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.జిల్లాలోని 262 పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్కౌట్స్ గైడ్స్ యూనిట్లలో దాదాపు 2500 మంది విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ప్రధానం చేసినట్లు చెప్పారు. వీరికి మరొక ఆరు నెలల శిక్షణ అనంతరం మార్చిలో ప్రథమ సోపాన్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు మహమ్మద్ ఇలియాస్, చంద్రశేఖర్ , గైడ్ కెప్టెన్లు సుజాత, రాజేశ్వరి, డైట్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయానికి విరాళం



**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :** ముదినేపల్లి లోని బండపల్లి శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి ముందడుగు వేసి ముక్కా వరలక్ష్మి లక్ష రూపాయల విరాళాన్ని అందించారు.స్థానిక మండలం ముదినేపల్లి గ్రామంలోని బండపల్లి శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయానికి లక్ష రూపాయల విరాళాన్ని నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జి ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి తమ స్వంత నిధుల నుండి ఆ గ్రామ పెద్దలకు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బండపల్లి శ్రీ ఎల్లమ్మ ఆలయం గ్రామ ప్రజల ఆత్మీయతకు ప్రతీక అని ఈ ఆలయం అభివృద్ధి మనందరి బాధ్యత అని అన్నారు. మన సంప్రదాయాలకు, విలువలకు ప్రతీకలైనవి ఈ ఆలయాలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు,కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

### మహిళలకు పిల్లలకు పోషకాహారం ఎంతో అవసరం – సిడిపిఓ రేణుక

**పుల్లంపేట, మేజర్న్యూస్ :** మహిళలకు పిల్లలకు పోషక ఆహారం ఎంతో ముఖ్యమని సిడిపిఓ రేణుక తెలియజేశారు. బుధవారంపుల్లంపేట మండలం లోనిప్రకాశ్నగర్కాలనీఅంగన్వాడీకేంద్రం నందు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో సిడిపిఓ రేణుక మాట్లాడుతూ మార్చి 8,2018 న అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ పోషణ మహా కార్యక్రమాన్ని ప్రారంభించారనీ దీని యొక్క ఉద్దేశం తల్లులు,పిల్లలు,కిషోరబలికలుకు మెరుగైన పోషణ అందించాలన్నారు.ప్రతి ఒక్క గర్భవతి,బాలింత, పిల్లలు, కిషోర బలికలు, మంచి పోషకాహారం తీసుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లుజయలక్ష్మి,గుణవతి,పార్వతి,అంగన్వాడీటీచర్లు రోజా,అశలత, శ్రీదేవి,రమాదేవి,శ్రీలత,జయలక్ష్మి,అంగన్వాడీ హెల్పర్ మెడలమ్మ, రాజేశ్వరి, అంజమ్మ,టీచర్లు రజియా, సుశీల, విజయ, సునీత, మహిళ పోలీస్ పావని, ఏఎన్ఎంలు, ఆశాలు నూర్జహాన్, సునీత గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్



**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండల కేంద్రంలోని బిజెపియువజనవిభాగజిల్లాప్రధానకార్యదర్శిచిన్‌రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మా నాయకుడు నరేంద్ర మోడీ పుట్టినరోజు మాకు ఈ దేశానికి సేవ చేసే రోజు అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం రోజున సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** భారతమాత ముద్దు బిడ్డ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా పెద్దఓరంపాడు శ్రీ సిదేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత చిన్నంపల్లి గ్రామం ప్రకాష్ నగర్ లో బిజెపి కార్యకర్తలు, మోడీ అభిమానులు మధ్య కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఇంచార్జి గడ్డం చెంగల్ రాజు, ఓబుళవారిపల్లి మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు దేవి, బిజెపి సీనియర్ నాయకులు పి. రామసుబ్బారెడ్డి,డి ప్రశాంతం రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్యయ, ప్రధాన కార్యదర్శిలు సుబ్రహ్మణ్యం, కేశ్వరాజు,వేణుగోపాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,శివ, సురేష్ రాజు, చలపతి, హరి,సురేంద్ర రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహ, అనిల్ రెడ్డి,సుబ్రహ్మణ్యం రాజు, శ్రీనివాసులు రాజు,మరియు బిజెపి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగినదని ఓబులార్ పల్లె బిజెపి మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి తెలిపారు.





# ప్రధాని మోదీ సారధ్యంలో భారతదేశ అభివృద్ధి పరుగులు

### బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్,సీనియర్ నాయకులు చల్లపల్లె – టీస్టాల్ ఆనంద్ ఆధ్వర్యంలో భారత ప్రధాని జన్మదిన వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,నిమ్మనపల్లి సర్కిల్ వద్ద గల ఆనంద్ టీస్టాల్ ఎదుట ఘనంగా భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. బుధవారం టీస్టాల్ నిర్వాహకులు ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్,రాజంపేట టిడిపి పార్లమెంట్ అదికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, నాయకులు వరదారెడ్డి నారద రెడ్డి,ఆకుల కృష్ణమూర్తి,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,బండి ఆనంద్,జెకే వర్మ,రూరల్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకటరమణా రెడ్డి,పిల్ల స్వామి నాయక్,ఓసూరి కిరణ్,భువనేశ్వరి సత్య, కోసూరి భవాని,టిడిపి నాయకులు నరసింహా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జునలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టడంతోపాటు,ప్రధానికి పుట్టినరోజు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహ రెడ్డి,సాయిలోకేష్, యల్లంపల్లి ప్రశాంత్ తదితరులు మాట్లాడుతూ భారత దేశప్రగతి కోసం,ఆర్థికంగా దేశాన్ని ప్రపంచంలోనే మెదటిస్థానంలో ఉండాలని వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మరింత ఉత్సాహంతో దేశం కోసం పనిచేసేలా భగవంతుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. దశాబ్ద కాలానికిపైగా ప్రతి ఏటా ఆనవాయితీగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న టీస్టాల్ ఆనందను ప్రత్యేకంగాఅభినందించారు. అలాగేమోదీ పుట్టిన రోజు ప్రజలకు ఉచితంగా టీలు పంపిణి చేయడం ఆయన అభిమానానికి నిదర్శనమని కితాబునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో స్వచ్ఛ భారత్,మేక్ ఇన్ ఇండియా,డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి పథకాలు కోట్లాది భారతీయులకు ప్రేరణగా నిలిచాయన్నారు. అభివృద్ధి,శాంతి,ప్రజాసంక్షేమంతో భారత్ పేరును ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. ప్రధానికి సుదీర్ఘాయుష్షు,ఆరోగ్యం ప్రసాదించి భారత దేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లా డుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఏకతాటిపై నడుస్తోందని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూరుతో ప్రపంచానికి భారతశక్తినీ చాటిచెప్పారని, జీఎస్టీ స్లాబ్ సిస్టంలో మార్పులు చేసి దేశ ప్రజలపై ఆర్థికభారాన్నితగ్గించారనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి,కూటమి నాయకులు పాల్గొన్నారు.




# మదనపల్లె మార్కెట్ కమిటీ డైరెక్టరుగా చల్లా నరసింహులు

### – శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టరుగా సిటిఎం పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చల్లా నరసింహులు నియమితుల య్యారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన ఎమ్మెల్యే షాజహాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా చల్లా నరసింహులును పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చల్లా నరసింహులు విశేషమైన సేవలు అందించారన్నారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరుగా నియమించడం శుభ పరిణామమన్నారు. తెలుగు దేశం పార్టీలో నిస్వార్ధంగా పనిచేసిన వారికే అధిక ప్రాధాన్యతఉంటుందనిస్పష్టంచేశారు. భవి ష్యత్తు లో చల్లా నరసింహులు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనం తరం చల్లా నరసింహులు మాట్లాడుతూ తనను మార్కెట్ కమిటీ డైరెక్టరుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా లకు కృతజ్ఞతలు తెలియ జేస్తు న్నా మన్నారు. ఇందులో భాగంగామార్కెట్‌కమిటీ డైరెక్టర్లుగా ఎంపికైన బి. శ్యామలమ్మ,మునుస్వామినాయక్,సీనియర్ నాయకుడు రెడ్డి రాంప్రసాదులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నందలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

**నందలూరు మేజర్‌న్యూస్:** మహిళలు, చిన్న పిల్లలు, ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఆనందంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని డాక్టర్ శరత్ కమల్, బి జె పి నాయకులు ఆది నారాయణ , హిమగిరి నాథ్, జనసేన నేత మస్తాన్ రాయల్ పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నందలూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వీరు స్వస్థ నారి సశక్త్ పరివారం అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ మహాత్మ గాంధీ జయంతి వరకు నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి.. ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన



కుటుంబాల కోసం ఈ కార్యక్రమాన్ని జరుగుతున్నట్లు తెలిపారు. మీ ఆరోగ్యం కోసం ముందుకు సాగాలని మహిళలను కోరారు. ఇందులో భాగంగా రక్తపు పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, పోషణ అభియాన్, (ఈట్ రైట్) సరైన ఆహారం తీసుకోవాలి, తల్లి బిడ్డ సేవలు, వయో వృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిశోర బాలికల ఆరోగ్య పరిక్షలు, క్షయవాది స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంమొదలుకొని దాదాపు అన్ని ప్రాంతాలలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆయుష్ మాన్‌ఆరోగ్య కేంద్రాల అన్నింటిల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్ర మాన్ని మహిళలు అందరూ పూర్తిగా వినియో గించుకోవాలని తెలిపారు. మహిళలే కాకుండా అందరూ వచ్చి తమ ఆరోగ్యాన్ని పర్య వేక్షిం చుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాన్ని మహిళలు చిన్నపిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. శరత్ కమల్,సీ. హెచ్. ఓవేంకట నారాయణ , పిహెచ్‌ఎన్ శైలజ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ స్త్రీలకు వరం



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** మహిళలు నేడు ఎదుర్కొంటున్న అన్ని రకాల ఆరోగ్య సమస్యల పరిస్కారనికి ఇదో చక్కటి అవకాశమని,ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని తలుపుల వైద్యాధికరులు డా: శ్రీగిరీష మరియు డా: చంద్రశేఖర్ నాయక్ సంయుక్తంగా అన్నారు. బుధవారం తలుపుల పంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన అభియాన్ కార్యక్రమంలో డాక్టర్స్ వివరిస్తూ ఆరోగ్య వంతమైన మహిళ తోనే శక్తివంతమైన కుటుంబం సాధ్యమని ప్రతి ఒక్కరు అనారోగ్య లక్షణాలను త్వరగా గణించి చికిత్స పొందాలని తెలిపారు. కార్యక్రమమును లాంచనంగా ప్రారంభించి. మహిళా ఆరోగ్యం పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ములు పెద్ద పీట వేస్తున్నాయని. , క్యాన్సర్ స్క్రీనింగ్, జీవన శైలిలో మార్పులు పై అవగాహనా సదస్సు, వ్యాధి నిరోధక టీకాలు, ప్రసూతి ప్రయోజనాలపై అవగా హన, ప్రధాన మంత్రి ఆరోగ్య భీమా కార్డుల నమోదు, సికెల్ సెల్ పరీక్షలు,వివిధ సమస్యలకు మందుల పంపిణీ, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోపర్యవేక్షకులుశ్రీనువాసులు, కృష్ణయ్య, కుసుమ, ఏఎన్.ఎమ్ లు పాము న్నిసా నాగవేణి, కృష్ణమ్మ,సి హెచ్ ఓ చంద్రకళ,కుముద,లావణ్య,సౌజన్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

– స్వచ్ఛంధంగా పాల్గొన్న మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు మదనపల్లె రోటరీ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్ణాటక వారి ఆద్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మదనపల్లె రోటరీ క్లబ్ మెంబెర్ చైతన్య మాట్లాడుతూ రక్తదానం అనేది మానవతా సేవలో అత్యంత గొప్పదిగా పరిగణించ బడుతుందని,కేవలం ఆరోగ్యవంతుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు తనవంతు సేవ చేయవలసిన గొప్ప కర్తవ్యమని గుర్తుచేశారు.ప్రమాదాల్లో గాయపడిన వారు,ఆపరేషన్‌కు లోనయ్యే వారు,గర్భిణీ స్త్రీలు మరియు తీవ్రమైన అనారోగ్యంతో బాధపడే వారికి రక్తదానం ఎంతో అవసరమని,ఇది కేవలం అవసరమైన వారికి సహాయపడడమే కాకుండా, రక్తదాత ఆరోగ్యానికి కూడా ఎంతో మేలుచేస్తుందన్నారు.పాత రక్తకణాలు తొలగిపోయి,శరీరంలో కొత్త కణాల ఉత్పత్తి జరుగుతుందని,ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు.అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు బ్లడ్ బ్యాంకుల్లో నిల్వ చేయడం చాలా అవసరమన్నారు.అటువంటి రక్త నిల్వలుమనంరక్తదానంచేయడం ద్వారా ఏర్పడతాయన్నారు.కనుక ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలని ఆయన అన్నారు.అనంతరం యూనివర్సిటీ ప్రో–ఛాన్సలర్ యెన్.ద్వారకానాథ్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం పట్ల చూపిన ఉత్సాహం ప్రశంసనీయ మని,ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతనుపెంపొందించడమేకాకుండా, మానవతా విలువలనుబలపరుస్తాయనితెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించి మరెక్కువ మందికి ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించాలనితెలిపారు. విద్యా ర్థులుఎంతో ఆసక్తితోరక్తదాన శిబిరంలో పాల్గొన్నార న్నారు. సుమారు130మందికిపైగారక్తదానం చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా,అడ్వైసర్ ఆర్‌అండ్‌డి డాక్టర్ తులసి రామ్‌నాయుడు,సురేంద్రబాబు,గురు మూర్తి,ఇండియన్‌రెడ్‌క్రాస్‌సొసైటీమెంబెర్, డాక్టర్ నరేష్,మెడికల్‌ఆఫీసర్‌బ్లడ్‌సెంటర్,డాక్టర్‌చెన్నయ్య, ఎన్.ఎస్.ఎస్‌కో– ఆర్డినేటర్ రాజేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలి

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం – పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రాజు



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న జయమ్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆనందించదగ్గ విషయమని ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం సంబేపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాల నందు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన జయమ్మకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన జయమ్మ ను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబేపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్లో పనిచేస్తున్న జయమ్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికవడం హర్షించదగ్గ విషయం అన్నారు. తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. సేవకు ప్రతిఫలమే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు జయమ్మ మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచుతుందన్నారు. సన్మానించిన తోటి ఉపాధ్యాయ సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రమాదేవి ,శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ రాజు ఉపాధ్యాయులు రెడ్డన్న ఓబుల్ రెడ్డి నాగేశ్వర నాయక్ రెడ్డయ్య రాజు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కాలనీకి రహదారి ఏర్పాటు చేయండి మహాప్రభో

– అధికారులకు కురబవానికుంట కాలనీ వాసుల విజ్ఞప్తి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట పట్టణంలోని పేదవారికి కేటాయించిన కురబవానికుంట హౌసింగ్‌కాలనీకివెళ్లాలంటేబురద మయం.. ఆదమారిస్తేఅంతేసంగతులుఅన్నచందంగా మారింది. హౌసింగ్ కాలనీలో సుమారు 550 మంది లబ్ధిదారులకుఇళ్లస్థలాలనుమంజూరుచేశారు.ఈ కాలనీలో చాలావరకు పూర్తిస్థాయిలో ఇళ్లను నిర్మించి సుమారు 20 నుంచి 30 కుటుం బాలు నివాసం ఉంటున్నారు.మరికొంతమందిఈ కాలనీలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేసి నివాసం ఉండేందుకుసిద్ధంగాఉన్నారని తెలిపారు. కరెంటు, నీటిసౌకర్యంకల్పించారు,కానీ రహ దారి వేయడాన్ని మాత్రం అధికారులు మరచి పోయారంటూ ఆం దోళనవ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనాఉన్నతాధికా రులు చొరవ తీసుకొని హౌసింగ్ కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటు చేయడానికి ప్రత్యేకచొరవ చూపాలని కాలనీ వాసులు కోరారు.



# అన్నమాచార్య యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

– “రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0”



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకొని, అలాగే “రక్తదాన్ అమృత్ మహోత్సవ్ 2.0” లో భాగంగా, అన్నమాచార్య యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని, మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. కార్యక్రమ స్థలమంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొని, రక్తదానం చేయడానికి విద్యార్థులు క్యూల్లో నిలబడిన దృశ్యాలు హర్షణీయంగా కనిపించాయి. ఈ శిబిరంలో రక్తదానానికి ముందుకు వచ్చిన వందలాది మంది విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటిఎస్ వైస్ ఛైర్మన్ సి. యెల్లా రెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు, వైద్యురాలు డాక్టర్ సుభశ్రీ, ఏఐటిఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. జనార్ధన్ హాజరై రక్తదాతలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగావక్తలుమాట్లాడుతూరక్తదానం ప్రాణదానం అని, సమాజంలో ప్రతి ఒక్కరు రక్తదానంలో భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా యువతరమే దేశ భవిష్యత్తు అని, వారు ఇలాంటికార్యక్రమాల్లో ముందుండడం సమాజానికి ఆశాజనకమని ప్రసంగించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మరియు వైద్యులు మాట్లాడుతూ రక్తం దానం చేయడం వలన అనేక ప్రాణాలుకాపాడబడతాయని,ఇదిఒక అమూల్యమైన సేవ అని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా ఇతరులకు ప్రాణాధారం అందించగలగడం అనేది ప్రతి మనిషి గర్వకారణమని చెప్పారు. రక్తదానం చేసిన విద్యార్థులందరినీ అభినందిస్తూ, నిర్వాహకులు ఎన్ ఎస్ ఎస యూనిట్ కృషిని ప్రశంసించారు. ఈ శిబిరంవిజయవంతంకావడానికి శ్రమించిన యూనివర్సిటీసిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మరియు వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా స్వస్థ్ నారీ శక్తి పరివార్ కార్యక్రమం

తల్లుల రతహీనత పౌష్టికాహారం పరిశుభ్రత మానసిక ఆరోగ్యం గురించి తెలియజేసిన డాక్టర్‌లు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా స్వస్థ్ నారీ శక్తి పరివార్ కార్యక్రమాన్ని ఈ రాయవరం ప్రభుత్వ వైద్యశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ రుబీనా లు మాట్లాడుతూ బుధవారం నుండి అక్టోబర్ 2 వరకు స్వస్థ్ నారీ శక్తి పరివార్ కార్యక్రమం భాగంగా మహిళలకు చికిత్స శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఆసంక్రమిత వ్యాధులపై మహిళలకు పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించి బిపి, షుగర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి వాటికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరుగుతుంది అనంతరం మహిళల ఆరోగ్యం లో భాగంగాసరైనసమయంలోసరైనఆహారం తీసుకోవాలని 10 19 సంవత్సరాల లోపు కిషోర్ బాలికలపై తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే క్షయ వ్యాధి లక్షణాలు గురించి చికిత్స గురించి చెప్పారు అనంతరం మహిళలతో ప్రత్యజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ, ఏఎన్ఎం అనిత ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాది నిజాయతీ



**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా నందలూరు కోర్టులో పని చేస్తున్న ప్రముఖ న్యాయవాది వి. వినయ్ కుమార్ తమ నిజాయితీని నిరూపించుకున్నారు. ఈనెల 16వ తేదీ రాత్రి రైల్వేస్టేషన్ నుంచి కడప అంబేద్కర్ సర్కిల్ వరకు ఆటోలో వెళ్తున్న వినయ్ కుమార్ అదే సమయంలో ఓ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ కు సంబంధించిన సెల్ ఫోన్ వినయ్ కుమార్ ప్రయాణిస్తున్న ఆటోలో కనిపించింది. వెంటనే ఎవరో సెల్ ఫోన్ మర్చిపోయి వెళ్లారని భావించి ఆ సెల్ ఫోనును తనతో పాటుగా తీసుకుని వెళ్లారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఉదయం వరకు ఫోన్ చేయక పోవడంతో వెంటనే బుధవారం ఉదయం కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లోని ఎస్సై ప్రతాప్ రెడ్డికి అందజేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం పోలీసు విచారించి పాఠశాల కరస్పాండెంట్ కు అప్పగించారు. న్యాయవాది వినయ్ కుమార్ నిజాయితీకి పోలీసు అధికారులు, సహచర న్యాయవాదులు, బంధువులు స్నేహితులు, ప్రత్యేకంగా అభినందించారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రి ఏకశిలా నగరం ఒంటిమిట్టలో బుధవారం నాడు రామాలయం సర్కిల్లో వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే వాహనాలకు సంబంధించి లైసెన్సులు కూడా కలిగి ఉండాలని వాహనదారులు పాత బకాయిలు ఏదైనా ఉన్నచో వెంటనే ఆన్లైన్లో చెల్లించవలనని వాహనదారులకు ఒంటిమిట్ట సిఐ బాబు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అంతేకాకుండా వాహనదారులకు హెల్మెట్ ఎంతో అవసరం అని, హెల్మెట్ ధరించడం వలన ఎంతటి ప్రమాదం నైనా ఎదుర్కోవచ్చునని అంటూ వాహనదారులు వేగాన్ని తగ్గించి తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని స్వస్థ నారి స్వసక్తి పరివార్ కార్యక్రమం



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మరియు కుమ్మనవారిపల్లి గ్రామపంచాయతీ నందు స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మహిళలు చిన్నపిల్లలు ప్రజలందరూ ఆరోగ్యం ఆనందంగా సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని రాజంపేట డివిజనల్ అధికారి డాక్టర్ సానే శేఖర్ మరియు స్థానిక పుల్లంపేట పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్ మనోజ్ చంద్ర పిలుపునిచ్చారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రి పుల్లంపేట గ్రామ సచివాలయం కొమ్మలవారిపల్లి గ్రామ సచివాలయం నందు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక పంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు బిజెపి మండల బిజెపి అధ్యక్షుడు మనో హర్ రెడ్డి. కంబాల శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ సెప్టెంబర్ 17వ తేదీ నుండి ఆగస్టు రెండో తేదీ వరకు నిర్వహిస్తున్నామని వివరించారు ఆరుగు కరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం మీ ఆరోగ్యం కోసం ముందుకు సాగాలని మహిళలు కోరారు ఇందులో భాగంగా రక్తపోటు మధుమేహం .నోరు . రొమ్ము క్యాన్సర్. గర్భాశై కాన్సర్ పోషణ పోషకాహారం తీసుకోవాలని తెలిపారు కొమ్మనవారిపల్లి సచివాలయం నందు జరిగిన ఈ కార్యక్రమం నందు డాక్టర్ ఎస్ మనో చంద్ర మాట్లాడుతూ తల్లి బిడ్డ సేవలు. వృద్ధుల ఆరోగ్య పరీక్షలు క్షయవ్యాధి స్క్రీనింగ్ మానసిక వైద్య సేవలు ఆయుష్ సేవలు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో ఈరోజు నుండి ప్రభుత్వ ఆసుపత్రి నందు హెల్త్ సెంటర్ నందు మరియు దాదాపు అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయుర్వేద డాక్టర్ కే భారతి దేవి సి హెచ్ ఓ రాజా సూపర్వైజర్ మహేష్ సుబ్బారెడ్డి స్థానిక ఎమ్మెల్ హెచ్ పి ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్స్ 104 సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్రెడిట్ ఆఫీసర్‌గా పుల్లంపేట యువకుడు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం, పుల్లంపేట గ్రామానికి చెందిన మామిళ్ళ వెంకటరమణ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్రెడిట్ ఆఫీసర్ ఎంపిక అయ్యారు. వెంకటరమణ పుల్లంపేట గ్రామానికి చెందిన మామిళ్ళ వెంకటసుబ్బయ్య దం పతుల కుమారుడు. వారి కుమారుడు బ్యాంకు ఉద్యోగుడిగా ఎంపికైన విషయం తెలిసిన తల్లిదండ్రులు అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన తల్లిదండ్రులు, "మా అబ్బాయి కష్టానికి ఫలితం వచ్చింది. ఇది చాలా సంతోషకరమైన సంఘటన" అని ఆనందభరితంగా తమ భావాలను వ్యక్తపరచారు.స్థానిక యువకుడు అగ్రబ్యాంకింగ్ రంగంలో ఉన్నత పదవిని పొందడం గ్రామవాసులందరికీ గర్వకారణమైంది.

## చిట్వేల్ తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్



**చిట్వేల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చిట్వేలు మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్, మండల తహశీల్దార్ ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖాధికారి, వీఆర్వోలు,సర్వేయర్లు,పంచాయతీసెక్రటరీలతోరీ సర్వే, ఈ-పంట, స్వామిత్వ తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.

## చమర్తిని సన్మానించిన ఎంజీపురం గ్రామస్తులు

- గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి
- ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం
- గజమాలతో కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తమ గ్రామంలో ఎప్పటి నుంచో ఉన్న నీటి సమస్యకు పరిష్కారం చూపుతూ, తమ సమస్యను పరిష్కరించిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ని ఎంజీపురం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నీటి సమస్యను పరిష్కరించాలని, ప్రస్తుతం గ్రామంలో నీటి సమస్య లేకుండా చేయడంలో చమర్తి జగన్మోహన్ రాజు గ్రామంలో తమకు మద్దతుగా నిలిచారని, ఆయన ఆధ్వర్యంలో తాము పని చేస్తామని, అలాగే గ్రామస్తుల తరపున ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా పయనించాలన్నదే తన ఉద్దేశమని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ సర్పంచ్ బూశెట్టి వెంకటసుబ్బయ్య, గ్రామటిడిపి అధ్యక్షుడు ముమ్మిడిశెట్టి రమేష్ నీటి సంఘం అధ్యక్షులు బూసెట్టి వెంకటసుబ్బయ్య, కో కన్వీనర్ కోటకొండ కృష్ణయ్య, బూత్ కన్వీనర్లు, వెంకట సుబ్బయ్య నాగ సుబ్బారెడ్డి, సంఘ రాజు వెంకట సుబ్బరాజు, పసుపు లేటి శ్రీనివాసులుపలువురుటిడిపిముఖ్యనాయకులుకార్యకర్తలుప్రజలు పాల్గొన్నారు.



## విశ్వకర్మను ఆదర్శంగా తీసుకోవాలి : డిఆర్ఓ మధుసూదన్ రావు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రకరకాల వృత్తులకు ఆద్యుడైన దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల వారు తమలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ వేడుకలకు డిఆర్ఓ మధుసూదన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ విశ్వకర్మ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్టేట్ ప్రోగ్రామ్ గా ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మస్వయంభుగా,ప్రపంచసృష్టికర్తగా పరిగణించ బడ్డాడని చెప్పారు. కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవ నాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడని ప్రతీతి. విశ్వకర్మను దివ్య వడ్రంగిఅనికూడాభావిస్తుంటారన్నారు. కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ వాళ్ళు మాత్రమే కాకుండా వడ్రంగులు,చేతివృత్తులవారు,హస్తకళాకారులు, మెకానిక్స్, స్మిత్‌లు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు ఆయనను భగవంతుడిగాభావిస్తుంటారని,కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారని, అలాగే రైతులు తమ నాగళ్ళు, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ , కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది వివిధ చేతి కుల వృత్తుల సభ్యులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రుల వేడుకలకు చమర్తిని ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** బుధవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలసి శ్రీ మత్స్యాకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్ర బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో దేవి శరన్నవరాత్రులు ఎంతో వైభవోపేతంగా జరపడం చాలా అభినందనీయం అని, రాజంపేట దసరా ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని, అలాగే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయాలని, అలాగే అమ్మవారి కృప ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆలయ కమిటీ సభ్యులు గ్రంధి నాగ సత్యనారాయణ, తలిశెట్టి రమేష్, రవికుమార్, పురుషోత్తం, పద్మశ్రీ మనీ, వెంకటేశ్వర్లు, నవీన్, సత్యనారాయణ, చంద్ర, సింగంశెట్టి రవి, పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# పిడుగుపాటుకు విద్యుత్ సామాగ్రి ధ్వంసం



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** భారీ పిడుగు ఎక్కడ పడిందో తెలియదు, ఇంటిలో ఎలక్ట్రికల్ సామాన్లు బూడిదఅయ్యాయి .బుధవారం, తెల్లవారుజామున 4:30 కు మొదలైన వర్షం సుమారు 5 గంటల సమయంలో ఊరంతా ఒక్కసారి ఉలిక్కిపడింది. భారీ ఉరుములతో ఒకవైపు వర్షం కురుస్తున్న సమయంలో భారీ శబ్దం ఒక్కసారిగా అందరిని ఉక్కిరిబిక్కిరి చేసింది. గృహాలలో నివాసముంటున్న వారు భయభ్రాంతులకు గురయ్యారు. ఆ పిడుగు ఎక్కడ పడిందో తెలియదు. కానీ చిట్వేలి పట్టణంతోపాటు చుట్టుపక్కల పల్లెల్లో ఇండ్లలో ఉన్న ఫ్యాన్లు, ఫ్రిజ్జు మరికొన్ని ఎలక్ట్రికల్స్ టీవీలు కాలిపోయాయి. తెల్లారేసరికి ఎలక్ట్రికల్ షాపుల వద్ద ఫ్యాన్లు ఫ్రిడ్జు తరలి వెళ్లాయి. రిపేర్లు చేయించుకునేందుకు ఇంటి యజమానులు ఎలక్ట్రిషన్ కొరకుఎదురుచూసే పరిస్థితి ఏర్పడ్డాయి. ఇలాంటి సంఘటన గత ఐదు సంవత్సరాల ముందు జరిగినట్లు చిట్వేలి ప్రాంత ప్రజలు తెలిపారు. ఊరిలో పిడుగు పడిందేమోనని ఉక్కిరి బిక్కిరి అయ్యామని తీరా చూస్తే ఇంటిలో ఉన్న ఎలక్ట్రికల్ సామాన్లు దెబ్బతిన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.పిడుగుపడేసమయాల్లో ఇంటర్నెట్ కనెక్షన్లు టీవీలకు అమర్చి ఉన్న ఫ్రిజ్జులు వాడుతున్న వాటిని తప్పనిసరి స్టెబిలైజర్లు ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకుంటే వీటి నుండి కాస్త బయటపడవచ్చని ఎలక్ట్రిషన్ మెకానికులు తెలిపారు.



# వాల్మీకుల అభ్యున్నతి,అభివృద్ధికి చొరవ చూపాలి

**వాల్మీకి మహాసేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ముత్తరాసి హరికృష్ణ – మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి వినతి**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవాల్మీకులజనాభా30 లక్షల మందికిపైగా వున్నారని,అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజక వర్గంలో 45 వేలకు మించి ఉన్నారని కావున వాల్మీకుల అభ్యున్నతికి,అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూఎమ్మెల్యే షాజహాన్ బాషాకి వాల్మీకి మహాసేన కమిటీ సభ్యులతో కలసి ఎపి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ముముత్తరాసి హరికృష్ణ వినతిపత్రంఅందజేశారు.అలాగేవాల్మీకుల చిరకాల దశాబ్దాల కల ఎస్టీ పునరుద్ధరణ ,అక్టోబరులో జరిగే వాల్మీకి జయంతి ఉత్సవాలను మదనపల్లి ప్రభుత్వం నిర్వహించాలని వాల్మీకి మహాసేన డిమాండ్ చేస్తోంద న్నారు.వాల్మీకి జయంతిని జాతీయసెలవుదినంగా ప్రకటిం చాలని,ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి ఎస్టీ రిజర్వేషన్ కొనసాగించాలని కోరారు. పాదయాత్రలో భాగంగా అనేకమార్లు వాల్మీకులను ఎస్టీలుగా చేస్తామని చెప్పింది తెలుగుదేశ ప్రభుత్వ మేనని,ఎన్నోమార్లు వాగ్దానం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ బాబులు వాగ్దానాలు నిలబెట్టుకోవడంపైన ప్రభుత్వం దృష్టికి శాసనసభ సమావేశాలలో తీసుకెళ్లాలని కోరారు. వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ,వాల్మీకి జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించడం,వాల్మీకి మహర్షి చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించడం,ఎపిలోని వాల్మీకుల నియోజకవర్గాల వారీగా జనగణన చేపట్టాలని,ఎస్టీ రిజర్వేషన్ల కోల్పోవడం వలన 66 ఏళ్లుగా ఆర్థిక అభివృద్ధికి నోచుకోలేక పోయామని కావున వాల్మీకి కార్పొరేషనుకు ప్రతి ఏడాది 10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించడం,కులవృత్తి లేని వాల్మీకి జాతి యువత ఉపాధి కోసం పక్కరాష్ట్రాలకు వలస వెళ్ళకుండాఉపాధికల్పించడం,ప్రతి నియోజకవర్గం లో వాల్మీకి భవన్ నిర్మాణానికి 5 ఎకరాల స్థలం, రూ. 5కోట్లుమంజూరుచేయాలని వాల్మీకి మహాసేన డిమాండ్‌చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో గౌర వాధ్యక్షులుచిప్పిలిచెంద్రాయుడు,జిల్లా ఉపాధ్యక్షులు విజయ కుమార్,వాల్మీకి మహాసేన నాయకులు మిద్దింటిరవికిరణ్,బొంతశ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేయడం దారుణం

**వైఎస్ఆర్సీపీ యువ నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి**



**నందలూరు మేజర్‌న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 15వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం దారుణమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నందలూరు మండల యువ నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్‌కు బాకీ ఉన్న 2వేలకోట్లబకాయిలను,ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతక్షణమేచెల్లించి,ఆరోగ్యశ్రీసేవలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాష్ట్రంలో నిరుపేదలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను కళ్ళు పెద్దవిగా చేసుకుని వాస్తవాలను గ్రహించి, వీలైనంత త్వరగా ఎన్టీఆర్ వైద్య సేవలను పునఃప్రారంభించే విధంగాతగినచర్యలుచేపట్టాలని ఆయన డిమాండు చేశారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్

**మహిళలకు మెరుగైన వైద్యసేవలే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం – డాక్టర్ కిరణ్ కుమార్ స్పష్టం**






**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని,ఇందులో భాగంగా బుధవారం బి.కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన వైద్య సదుపాయాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వ్యాధులను ముందుగా గుర్తించి అవసరమైన ఆరోగ్య సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు .బాలికలు, యువతులు, మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ హసీనా పర్వీన్,డాక్టర్ వెంకటరామయ్య,డాక్టర్ దుర్గాదేవి,ఆసుపత్రి సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం

**– సీఐ అనిల్ కుమార్**



**కలికిరి మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం అనిల్ కుమార్ హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులకు సూచించారు. బుధవారం యాంటీ డ్రగ్స్ పైన అగ్రికల్చర్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వాడకం శారీరకంగా, మానసికంగా నాశనం చేస్తుందని, “డ్రగ్స్ అంటే డెత్” అనే నినాదంతో చైతన్యం కల్పించారు.క్రికెట్ బెట్టింగ్, జూదం వంటి అలవాట్లు ఒకసారి మొదలైతే భవిష్యత్తును చీకటిలోకి నెడతాయని హెచ్చరించారు. అలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆన్లైన్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్లు, ఓటీపీ, పాస్వర్డ్ షేరింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరికలు చేశారు. “తన వ్యక్తిగత సమాచారం తనకే పరిమితం” అనే నినాదం విద్యార్థులకు తెలియజేశారు. ర్యాగింగ్, బాల్యవివాహాలు వంటి అంశాలు జీవితాన్ని నాశనం చేస్తాయనే విషయం విద్యార్థులకు వివరించారు.”చిన్న తప్పిదం పెద్ద నష్టం” అనే ఉదాహరణలతో నేరాల పరిణామాలను తెలియజేశారు. తప్పుడు సమాచారం పంచడం, వదంతులు వ్యాప్తి చేయడం చట్టపరంగా నేరం అని పోలీసులు గుర్తు చేశారు. సోషల్ మీడియాను విద్యా అభివృద్ధి, జ్ఞాన పెంపు కోసం మాత్రమే ఉపయోగించాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం ప్రతి ఒక్కరి కర్తవ్యమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాపాయమే కాక చట్టపరంగా శిక్షార్హం అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ రామాంజనేయరెడ్డి, డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ ఈశ్వర్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ హేమ నారాయణరెడ్డి, కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ బిజెపి నాయకులు స్థానిక భుజంగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు తరువాత అమ్మ పేరుతో ఒక చెట్టు, అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం, తదుపరి కేక్ కటింగ్ కార్యక్రమం మరియు అన్నదానం కార్యక్రమం. గడ్డం చంగల్ రాజు, తోట శ్రీనివాసులు, నారాయణ వర్మ, రామసుబ్బారెడ్డి, సుబ్బారావు, సాయం శ్రీధర్, మహిళా నాయకురాలు శ్రీమతి కుప్పాల జ్యోతి,గౌరీ కుమార్, సాయి ఆచారి, కుప్పాల కిరణ్ కుమార్ కాళప్పగారి రాము, సుమంత్, సతీష్ రాజు, సాయి ప్రశాంత్ మరియు కార్యకర్తలు మొదలగ్గు వారు పాల్గొన్నారు.





# యురియాకు ప్రత్యామ్నాయ పద్ధతులను రైతులకు సూచించాలి

**– గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించాలి – మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భూసారాన్ని హరించే రసాయన ఎరువులు వినియోగం తగ్గించేలా అవగాహనా పెంచాలని మదనపల్లి మండల సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.బుధవారం ఎంపిపి రెడ్డెమ్మ అధ్యక్షతన ఎంపిడిఓ తాజ్ మస్రూర్ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,వెలుగు చంద్ర,వైస్ ఎంపిపి నందినిలు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణం మార్పులను పరిగణలోనికి తీసుకొని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిటిఎం మరియు బొమ్మల చెరువు పిహెచ్ఎల్ పరిధిలో వైద్యసేవలు సకాలంలో అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వాలని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన పెంచాలన్నారు. అదేక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారం పెంచే సహజ ఏరువుల వినియోగించే విధంగా చైతన్యపరచాలన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ వేరుశనగ సాగు ముందుకు సాగలేదని,ప్రస్తుతం వరి సాగు జరిగిందన్నారు.యూరియా నిల్వలు వినియోగంపైన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని నానో యురియా వాడకం గురించి తెలియజేశా మన్నారు.హార్టికల్చర్ అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది 1000 ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 5 ఎకరాల్లోపు ఎస్సీ,ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతోను ఓసీలకు 90 శాతంతో సబ్సిడీతోను డ్రిప్ పొందవచ్చునని సూచించారు.అలాగే ప్రభుత్వం పాలి హౌసులకు,మినీ ట్రాక్టర్లకు సబ్సిడీతో పొందే అవకాశం కల్పించిందని సూచించారు.పశుసంవర్ధక శాఖ వైద్యులు మాట్లాడుతూ పాడి రైతులు పేయదూడలు మాత్రమే జన్మించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం తీసుకు వచ్చిందని ఒక ఇంజక్షన్ ధర 150 రూపాయలు మాత్రమే ప్రభుత్వం నిర్ణయించిందని,ఈఅవకాశాన్నిరైతులంతా సద్వినియోగం సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నామన్నారు. ఎంపీడీవో తాజ్ మస్రూర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను అన్ని పంచాయతీల్లో సక్రమంగా సకాలంలో చేసేవిధంగా కృషి చేస్తూనే ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.అలాగే మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు,కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ వెంచర్ పేరుతో సీనియర్ సిటిజన్స్ స్థలాల ఆక్రమణ

న్యాయం చేయాలని భూ బాధితులు,జనసేన నాయకులు నిరసన – సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి వినతిపత్రం అందజేత




**మదనపల్లె,మేజర్న్యూస్:** మదనపల్లి రూరల్ మండలం,పోతబోలు గ్రామపంచాయతీ,సర్వే నెంబర్ 153లో జరిగిన రూ 100 కోట్ల భూ దోపిడిపై చర్యలు తీసుకోవాలని బాధితులు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జనసేన పార్టీ నాయకులు రాయల్ గణి ఆధ్వర్యంలో భూ బాధితులు నారాయణ స్వామి,వరప్రసాద్, లత,మల్లికార్జున శెట్టి,ఇషాక్,మహల్ బాబ్ జాన్, త్యాగ రాజు,రెడ్డప్ప, వెంకటరమణ,పలువురు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్యనగర్ రియల్ ఎస్టేట్ పేరుతో గత 15 ఏళ్ల కిందట పోతబోలు గ్రామపంచాయతీలో సర్వే నెంబర్ 153లో 3.54 ఎకరాల స్థలంలో కొందరు వెంచర్ వేసినట్లు తెలిపారు.ఈ వెంచరులో మొత్తం 192మంది కంతుల ప్రకారం ఇళ్ల స్థలాలను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.అప్పుడు ఎవరికి కావాల్సిన ఇళ్లస్థలాలను భాగ్యనగర్ వెంచరులో కేటాయించినట్లు తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీలోని కొందరు నాయకులు వెంచరులో వేసిన రాళ్లను తొలగించి,మొత్తం స్థలాన్ని చదును చేసి వ్యవసాయ భూమిగా మార్చి ఫెన్సింగ్ వేశారని తెలిపారు.వీరే ఆ భూమి తమదేనని వారి ఆధీనంలో ఉంచుకున్నట్లు వెల్లడించారు.మొత్తం 192 మంది కొనుగోలుదారులు ఈ స్థలాలపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని,అక్కడికి వెళ్లిన భూబాధితులను బెదిరిస్తున్నట్లు వాపోయారు.ఇప్పుడు ఇదే స్థలాల పక్కనే నేషనల్ హైవే రోడ్డు వెళ్ళిందని,అక్కడ కుంట స్థలం రూ. 30 లక్షల వరకు ధర పలుకుతున్నట్లు పేర్కొన్నారు.ప్లాట్లు కొన్నవారికి స్థలాలు చూపకుండా అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడికి వెళ్లిన వారిని బెదిరించి బయటకు పంపుతున్నట్లు పేర్కొన్నారు.ఎవరైతే స్థలాలు కొన్న భూయజమానులు,వారి కుటుంబ సభ్యులు రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోతున్నట్లు తెలిపారు.ఇందులోని 1.25 ఎకరాల భూమిని చదరపు గజములతో విక్రయం చేసి,వారి అనుభవంలో ఉంచుకున్నట్లు చెప్పారు. తమకు న్యాయం చేయాలని మదనపల్లి తహసీల్దారుకు విన్నవించడం జరిగిందన్నారు.కొనుగోలు చేసిన రిజిస్ట్రేషన్ పత్రాలను,ప్లాట్ల నెంబర్లను కూడా జత చేసి రెవిన్యూ అధికారులకు అందించినట్లు తెలియజేశారు.స్పందించిన రెవెన్యూ అధికారులు గత నెల 30న ఆ స్థలంలో నోటీసు బోర్డు పెట్టారని,ఆ నోటీసు బోర్డును తొలగించి దౌర్జన్యం చేస్తున్నట్లు తెలిపారు.ప్రశ్నించిన స్థల కొనుగోలుధారులుపై క్రిమినల్ కేసులు పెడతామని,చంపివేస్తామని బెదిరింపులకు దిగుతున్నట్లు ఆగ్రహించారు.వీరితో తమకు ప్రాణహాని ఉందని మదనపల్లి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.అక్కడ స్థలం రాదని మనోవేదనకు గురైన శంకర్ అనే వ్యక్తి మృతి చెందారని తెలియజేశారు. సంబంధిత రెవిన్యూ అధికారులు రికార్డులు సమగ్రంగా పరిశీలించి ఆ భూమి తనది అంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు.ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాలని కోరారు.తమకు న్యాయం జరగకపోతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లి విన్నవిస్తామని పేర్కొన్నారు.అనంతరం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి బాధితులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# యదువంశ సేన జిల్లా అధ్యక్షులుగా పునగాని వెంకటేష్ యాదవ్



**చిట్వేలి, మేజర్న్యూస్ :** యదువంశసేన జిల్లా అధ్యక్షులుగా అన్నమయ్య జిల్లాకు ఎన్నికైనట్లు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు చిట్వేలి ,మండలానికి చెందిన గరుగుపల్లె, గ్రామానికి చెందిన పునగాని వెంకటేష్ యాదవ్, వెల్లడించారు. రాష్ట్ర నాయకత్వం య దువంశ వృక్షం కువైట్ సంఘం తరపున కువైట్ లో ఎనరాని సేవలు అందించిన వెంకటేష్ కు సంఘం తరపున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర నాయకత్వం తెలిపింది. కువైట్ లో అతను నిరంతరం సేవాభావంతో బ్లడ్ బ్యాంక్ ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడం ఏ కష్టం వచ్చినా నేనున్నానని ధీమా ఇస్తూ అన్యాయాల మీద పోరాడి సమాజ సేవ పట్ల ఎంతో ఆదరభిమానం సొంతం చేసుకున్న వెంకటేష్ కు ఈ పదవి వరించడం వలన రాష్ట్ర నాయకత్వం ప్రజలకు అందుబాటులో ఉండి జాతి కొరకు కృషి చేయాలని సూచించినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పునగాని వెంకటేష్ యాదవ్ ,మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు చిత్తశుద్ధితో సేవలందిస్తానన్నారు సమాజం పట్ల రాష్ట్ర య దువంశ జాతీయ కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర నాయకులు అందరికీ జిల్లా నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.



# మైనర్ బాలిక మృతిపై విచారణ జరపాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సోమవారం నాడు రాయచోటి పట్టణ ప్రాంతంలోని ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపి మృతికి గల కారణం తెలియజేయాలని పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక తరగతి గదిలో క్రమశిక్షణ తో కూడిన విద్యనభ్యసిస్తోంది కాగా బాలిక సొంత ఊరు ఎండపల్లి అయినప్పటికీ విద్యాభ్యాసం దృష్ట్యా బాలిక తల్లిదండ్రులు రాయచోటి పట్టణంలో ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటూ బాలికను చదివిస్తున్నారు . ఈనెల 15వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో బాలిక తల్లి తన పని ముగించుకుని ఇంటికి వచ్చి చూడగా బాలిక ఊరికి వేలాడుతూ కనిపించడంతో ఇరుగుపొరుగు వారిని పిలిపించి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా అప్పటికే బాలిక మృతి చెందిందని తన మృతికి ఇంటిలో ఎటువంటి గొడవలు జరగలేదని బాలిక మృతిపై తమకు ఎటువంటి అనుమానం లేదని ఎవరి మీద అనుమానం లేదని బాలిక తల్లి తెలిపిందన్నారు. తర్వాత మృతి పట్ల రాయచోటి ఎమ్మార్వో బాలిక కుటుంబాన్ని పరామర్శించగా మంగళవారం నాడు బాలిక మృతదేహానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించారు. బాలిక తల్లిదండ్రులను పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులను కడప ఉమ్మడి జిల్లాల పౌర హక్కుల సంఘం నాయకులు విచారించి బాలిక మృతిపై అనుమానాలు ఉన్నాయని, అన్ని కోణాల నుంచి విచారించి సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు న్యాయవాది రెడ్డయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ .రవిశంకర్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. రవిశంకర్ లు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ నాగిరెడ్డిని కలిసిన వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ నాగిరెడ్డిని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి రామిరెడ్డి ధ్వజారెడ్డి తో పాటు పలువురు సర్పంచులు అనాల చెంగల్రెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు దార్ల చంద్రశేఖర్ ఆర్వీ రమణ రమేష్ నాగేంద్ర అనంతరాజుపేట చెందిన ఎంపి టీసీ బండారు మల్లికార్జున దొంతి రెడ్డి రాజారెడ్డి కె రమణారెడ్డి రమణ తో పాటు ఎంపిడిఓ నాగార్జున రావు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సారధ్యంలో అత్యంత ధృడమైన శక్తిగా భారత్

– గోసంరక్షణ్ ఏపీ అధ్యక్షులు డాక్టర్ వేంపల్లె అష్రఫ్ ప్రశంసలు



**కురబలకోట,మేజర్న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో అత్యంత ధృడమైన శక్తిగా భారతదేశం దూసుకెళ్తోందని,మోడీ అంటే నేడు ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో ఉప్పొంగుతోందని,మోడీ మేధస్సుతో ప్రపంచ దేశాల్లో దేశ కీర్తిపతాక సగర్వంతో రెపరెపలాడుతోందని అఖిల భారత గోసంరక్షణ్ మహాసంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వేంపల్లె అష్రఫ్ పేర్కొన్నారు.బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక దమ్మన్నబావి వద్ద గల ఇండియన్ హోటల్,అమీనాబీ సర్కిల్ వద్ద పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి మిత్రులు,పార్టీ అభిమానులకు పంచి పెట్టి లాంగ్ మోడీజీ అంటూ పెద్దఎత్తున ప్రధానికి జన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వేంపల్లి అష్రఫ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎంతలా ప్రజా సేవలో తరించినా తానే స్వయంగా వెళ్లి తల్లి ఆశీస్సులు తీసుకు నేవారు.ఆ తల్లి మిఠాయి తినిపించి,కొంగున కట్టి దాచుకున్న నాలుగు నోట్లు,ఓ పుస్తకం కొడుకుకిచ్చి నిండుగా దీవించేది.ఎంత హృద్యంగా ఉండేదో ఆ దృశ్యమన్నారు. ఇప్పుడు హీరాబెన్ ఈ భూమ్మీద లేకపోవచ్చు,దేశంలోని కోటానుకోట్ల మాతృమూర్తులు,ఆడబిడ్డలు ఆయన్ని మనసారా దీవిస్తున్నారు.భరతమాత దీవిస్తోంది తన ప్రియపుత్రున్ని నిండుగా ఈ నేలతల్లి దీవిస్తోంది శతమానంభవతి అంటూ కారణజన్ముడు,మన ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ అష్రఫ్ తన సంతోషం వ్యక్తం చేశారు.సరైన సమయంలో సరైన నాయకుడు దొరకడం మన అదృష్టం,దృఢ సంకల్పంతో దేశాన్నిముందుకు నడిపిస్తున్న నాయకులు మోదీజీ, అయన ఎల్లప్పుడూ పేదల అభ్యున్నతి కోసం పరితపించే నిరంతరం కృషీవలుడు, వారికోసం ప్రవేశపెట్టిన పథకాలల్లో సబ్ కా సాథ్,సబ్ కా వికాస్ ఆయన చేపట్టిన సాహసోపేత మైన సంస్కరణ తీసుకొచ్చి ప్రజలు,దేశ శ్రేయస్సు పట్ల నిబద్ధత ఎందరో జీవితాలను ప్రభావితం చేసే విధంగా అంకితభావంతో పనిచేస్తూ మనదేశాన్ని ప్రపంచ స్థాయిని బలోపేతం చేశారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కదిరిచేను వేములయ్య మాట్లాడుతూ మనదేశం మరింత వృద్ధి చెందాలంటేమోదీజీసారధ్యం ఎంతో ముఖ్యమన్నారు. ప్రస్తుతం భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగాఎదిగిందిఅంటేఅది మోడీ చాలవేనన్నారు.భగవంతుడుఆయనకుమంచి ఆరోగ్యం, అపరి మిత శక్తి ప్రసాదించి మాతృ భూమికి మరింత సేవ చేయాలని కోరుకొంటున్నట్లు ఆయన వెల్లడించారుబీజేపీ కురబలకోట మండల కార్యదర్శి వేంపల్లి వాజీద్,యువనాయ కులుపట్నంసల్మాన్, లేపాక్షిసుహేల్,పాలగిరి ఫరి యాజ్,నాసిర్,అఫ్రీజ్ పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేమన యానాది నాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ముక్కా వరలక్ష్మి

**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :** ఓబులువారిపల్లి బొమ్మవరం కమ్మపల్లి గ్రామానికి చెందిన వేమన యానాది నాయుడు మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

